ఈనాడు
epaper.eenadu.net

# ఉద్యోగుల యోగక్షేమాలే ముఖ్యం

పూతలపట్టు, న్యూస్‌టుడే: ఉద్యోగుల యోగ క్షేమాల ముఖ్యంగా సంస్థ పనిచేస్తుందని అమరరాజ సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ గల్లా రామచంద్రనాయుడు తెలిపారు. మండలంలోని పేటమిట్టలో అమరరాజ, రాజన్న ఫౌండేషన్, ఎంప్లాయిస్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఈఎస్ఐసీ) సంయుక్తంగా మోడిఫైడ్ ఎంప్లాయర్స్ యుటిలైజేషన్ డిస్పెన్సరీ (ఎంఈయూడీ)ని ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ డిస్పెన్సరీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు దోహదపడుతుందని తెలిపారు. అమరరాజ గ్రూప్ ప్రెసిడెంట్-గ్రూప్ హెచ్ఆర్ జైకృష్ణ మాట్లాడుతూ ఈఎస్ఐసీ కేంద్రం చిత్తూరులో ఉండడంతో ఉద్యోగులకు ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమైనప్పుడు సకాలంలో వెళ్లేందుకు ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు ఇక్కడ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈఎస్ఐసీ డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ తరహా డిస్పెన్సరీ రాష్ట్రంలో మొదటిది రాజన్న ఫౌండేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అమరరాజ బ్యాటరీస్ సీఈవో నరసింహులునాయుడు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎంఈయూడీ ప్రారంభిస్తున్న గల్లా రామచంద్రనాయుడు

Date : 13/07/2023 EditionName : ANDHRA PRADESH( CHITTOOR. )
PageNo :